జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

సోమవారం | 10 | ఆగస్టు | 2026 ◆ పేజీలు : 6



# ప్రపంచ ఆదివాసి దినోత్సవం

- ముఖ్యఅతిథిగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** ఖమ్మం గిరిజన భవన్ నందు ప్రపంచ ఆదివాసి దినోత్సవం అధికారికంగా ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఫిరంగి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్,మాట్లాడుతూ గిరిజనులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సకాలంలో చేరే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని, గిరిజన జాతులకు సమన్వయం చేయాలని, ప్రభుత్వం ఆదివాసులకు ఉపాధి కల్పించేందుకు అనేక రకాల పథకాలు

మిగతా 2 లో...



# తొలి విడతలో పేదలకు నిరాశ..
# రెండో విడతలోనైనా న్యాయం చేయాలి!

- అర్హులను గుర్తించి.. అవసరమైతే లాటరీ ద్వారా ఎంపిక చేయండి.
- ఓట్లు కాదు.. పేదరికం, అర్హతే ప్రామాణికం కావాలంటున్న నిరుపేదలు.
- పేదల గుడిసెల్లో వెలుగు నింపాల్సిన ఇందిరమ్మ ఇళ్లు.. రాజకీయ పలుకుబడికి కాకుండా నిజమైన నిరుపేదల గడపకు చేరినప్పుడే ఈ పథకం అసలు లక్ష్యం నెరవేరుతుందని గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు.

**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి, ఆగస్టు 9:** పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యం గొప్పదే అయినా.. క్షేత్రస్థాయిలో మాత్రం నిజమైన నిరుపేదలకు తొలి విడతలో ఇళ్లు దక్కకపోవడంతో వారి ఆశలు నిరాశగా మారుతున్నాయి. ఏళ్ల తరబడి పూరి గుడిసెల్లో, అద్దె ఇళ్లలో, కనీస వసతులు లేని ఇళ్లలో జీవిస్తున్న పేద కుటుంబాలు తమకు కూడా ఇందిరమ్మ ఇల్లు వస్తుందని ఆశగా ఎదురుచూశారు. అయితే తొలి విడతలో తమ పేర్లు లేకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తిరుమలాయపాలెం మండలం రఘునాథపాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుపై పేదల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. అర్హత ఉన్నప్పటికీ తమకు ఇళ్లు దక్కలేదని పలువురు పేద కుటుంబాలు వాపోతున్నారు. నిజంగా ఇల్లు లేని నిరుపేదలను గుర్తించడం కంటే రాజకీయంగా పలుకుబడి

మిగతా 2 లో...

# కెమెరా కన్ను...
# నేరగాళ్లకు చెక్!



- ఒక్క సీసీ కెమెరా. వంద మంది పోలీసులతో సమానం . ఏసీపీ తిరుపతిరెడ్డి

**పాలేరు ఆర్. సీ ఆగస్టు 09 ప్రజాజ్యోతి** నేరగాళ్ల కదలికలపై నిఘా పెట్టేందుకు సీసీ కెమెరాలు కీలక ఆయుధాలని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి అన్నారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. కూసుమంచి మండలం నరసింహులగూడెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆదివారం ఏసీపీ తిరుపతిరెడ్డి, గ్రామ సర్పంచ్ కలికిని సరిత గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడంలో సీసీ కెమెరాలు పోలీసులకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. నేరం జరిగిన తర్వాత నిందితుల కోసం వెతకడం కంటే నేరం జరగకుండా ముందస్తు నిఘా ఏర్పాటు చేయడం ముఖ్యమని ఏసీపీ అన్నారు. నరసింహులగూడెం గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుని కూసుమంచి మండలంలోని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సర్పంచులు, గ్రామ పెద్దలకు సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, ఉద్యోగులు, పాలక మండలి సభ్యులను

మిగతా 2 లో...

# నామినేటెడ్ పదవిపై తుపాకుల యలగొండ స్వామి పేరు

- మంత్రి తుమ్మల ప్రధాన అనుచరుడికి అవకాశం దక్కేనా?
- త్వరలో అధికారిక ప్రకటన



2 లో...

# బంగారం కోసం వృద్ధురాలి దారుణ హత్య



- ఆన్‌లైన్ బెట్టింగ్‌తో ఆర్థిక ఇబ్బందులు.. దోపిడీకి పథకం..
- ఇనుప రాడ్డుతో దాడి చేసి హత్య.. బంగారు గొలుసు తాకట్టు పెట్టి రూ.1.50 లక్షలు..
- కేసును ఛేదించిన కుసుమంచి, తిరుమలాయపాలెం పోలీసులు..ఇద్దరి అరెస్ట్..

**తిరుమలాయపాలెం, ప్రజాజ్యోతి:** ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటుపడి ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన ఓ వ్యక్తి బంగారు ఆభరణాల కోసం వృద్ధురాలిని దారుణంగా హత్య చేసిన ఘటన తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో కలకలం రేపింది. దోపిడీ అనంతరం బంగారు ఆభరణాలను సహచరుడి ద్వారా బ్యాంకులో తాకట్టు పెట్టించి రూ.1.50 లక్షల రుణం పొందినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి, వారి నుంచి బంగారు ఆభరణాలు, హత్యకు ఉపయోగించిన ఇనుప రాడ్డు, ద్విచక్రవాహనం, మొబైల్ ఫోన్లు, రుణానికి సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. పిండిప్రోలు గ్రామానికి చెందిన వి. ప్రశాంత్ (26) చికెన్ షాపు నిర్వహిస్తున్నాడు. ఆన్‌లైన్ బెట్టింగ్ కారణంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రశాంత్ దొంగతనానికి పాల్పడాలని నిర్ణయించుకున్నాడు. తన చికెన్ షాపు సమీపంలో నివసిస్తున్న వృద్ధ దంపతులను గమనిస్తూ.. వృద్ధురాలు

మిగతా 6 లో...

# నామినేటెడ్ పదవిపై తుపాకుల యలగొండ స్వామి పేరు

**ముదిగొండ ఆగస్టు 09(ప్రజాజ్యోతి )** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో భర్తీ చేయనున్న నామినేటెడ్ పదవుల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ నాయకుడు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రధాన అనుచరుడు తుపాకుల యలగొండ స్వామి పేరు ఖరారైనట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందనే చర్చ జిల్లాలో నెలకొంది. జిల్లా రాజకీయాల్లో సుపరిచితుడైన యలగొండ స్వామి ఎప్పుడూ అందరినీ కలుపుకొని ముందుకు సాగే నాయకుడిగా గుర్తింపు పొందారు. కార్యకర్తలు, నాయకులతో సన్నిహితంగా మెలుగుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ అందుబాటులో ఉండే వ్యక్తిగా ఆయనకు మంచి పేరు ఉంది. రాజకీయాలకు అతీతంగా వివిధ వర్గాలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అందరి మన్ననలు పొందడం ఆయన ప్రత్యేకతగా అనుచరులు పేర్కొంటున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న అనుబంధం స్వామికి రాజకీయంగా మరింత బలంగా నిలిచింది. తనను నమ్మి పని చేసే నాయకులు, కార్యకర్తలకు మంత్రి తుమ్మల ఇస్తున్న గౌరవం, ప్రాధాన్యతకు స్వామికి లభించనున్న పదవి నిదర్శనంగా నిలుస్తుందని పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో స్వామికి నామినేటెడ్ పదవి దక్కితే ఆయనతో పాటు జిల్లాలోని పార్టీ శ్రేణుల్లోనూ నూతన ఉత్సాహం నెలకొంటుందని వారు భావిస్తున్నారు. పది మందిని కలుపుకొని ముందుకు వెళ్లే యలగొండ స్వామి స్వభావం, అందరితో స్నేహపూర్వకంగా ఉండే తీరు, నిబద్ధతతో పని చేసే విధానం ఆయనకు అదనపు బలంగా మారాయని అనుచరులు పేర్కొంటున్నారు. పదవి దక్కితే తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరింత బాధ్యతాయుతంగా పనిచేస్తారనే విశ్వాసాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవం

(మొదటి పేజీ తరువాయి...)

ఉద్యోగాలు ఇస్తుందని, గిరిజన బిడ్డలు చదువులో రాణించాలని, గిరిజన పండుగలు, గిరిజనుల అభివృద్ధి కోసం నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరు చేసే బాధ్యత తీసుకుంటానని ప్రసంగిస్తూ ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియపరచడం జరిగింది. . తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం నాయకులు భూక్య వీరభద్రం, రామ్మూర్తి నాయక్ ఏ ఐ బి ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు రామ్మూర్తి నాయక్, కిషన్ నాయక్, వీరన్న, బస్కి నాయక్ ఏ ఐ పి ఎస్ ఎస్ ,భీముడు నాయక్ ఏ ఐ బి ఎస్ ఎస్ నాయకులు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు టీఎస్ టిటిఎఫ్ మంగ్యా నాయక్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు టీఎస్ టిటిఎఫ్ బద్రు నాయక్, బంజారా నాయకులు రాంబాబు, తారా దేవి ఏ ఐ బి ఎస్ ఎస్ మహిళా అధ్యక్షురాలు, సేవాలాల్ సేన విద్యార్థి సంఘ రాష్ట్ర నాయకులు సాయి కుమార్ ,మంగీలాల్ జాదవ్ ఎల్ ఐ వి ఇ,టీఎస్ టిటిఎఫ్ ఉపాధ్యాయ నాయకులు రాందాస్, సీతారాం, రమేష్, బాలాజీ, రాంజీ, మత్ర నాయక్, శ్రీనివాస్, హరి తదితరులు పాల్గొన్నారు.

# ఇరవై ఏళ్ల తర్వాత కలిసిన ఎస్ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు



**చింతకాని ఆగస్టు 09ప్రజాజ్యోతి :** 2006లో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకుని తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. చింతకాని మండలంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2006 SSC బ్యాచ్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పట్లో తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఉపాధ్యాయులను సత్కరించి, వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. రెండు దశాబ్దాల తర్వాత తమ విద్యార్థులను ఒకే చోట కలుసుకోవడం పట్ల ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని, 20 ఏళ్ల తర్వాత కూడా తమను గుర్తు చేసుకుని ఆహ్వానించి సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. పూర్వ విద్యార్థులు తమ జీవితాల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. చాలాకాలం తర్వాత కలుసుకున్న స్నేహితులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకోవడంతో పాఠశాల ప్రాంగణంలో సందడి నెలకొంది. ప్రస్తుతం వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పరస్పరం పంచుకున్నారు. మాకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను 20 ఏళ్ల తర్వాత సన్మానించుకోవడం జీవితంలో మరిచిపోలేని అనుభూతి. కార్యక్రమంలో 2006 SSC బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు, అప్పటి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారం కోసం వృద్ధురాలి దారుణ హత్య

(మొదటి పేజీ తరువాయి...)

సుగుణ బంగారు ఆభరణాలు ధరించి ఉండటాన్ని గుర్తించాడు.ఈ క్రమంలో జూలై 17 వ తేదీ మధ్య రాత్రి బంగారు ఆభరణాలు దొంగిలించాలనే ఉద్దేశంతో వృద్ధురాలి ఇంటికి వెళ్లాడు. ఆమె ప్రతిఘటించడంతో తన వెంట తీసుకెళ్లిన ఇనుప రాడ్డుతో దాడి చేయగా వృద్ధురాలు మృతి చెందింది. అనంతరం ఆమె మెడలో ఉన్న బంగారు బిళ్లలు, నల్లపూసల గొలుసును తీసుకుని అక్కడి నుంచి పరారయ్యాడు.హత్య అనంతరం దోచుకున్న బంగారు గొలుసును తన బంధువు, సహచరుడైన సరగండ్ల మహేష్(20)కు అప్పగించాడు. దానిని బ్యాంకులో తాకట్టు పెట్టి డబ్బులు తీసుకురావాలని సూచించాడు. మహేష్ ఖమ్మంలోని ఓ బ్యాంకులో తన పేరుతో బంగారు గొలుసును తాకట్టు పెట్టి



రూ.1.50 లక్షల రుణం పొందినట్లు పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది.. ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతి రెడ్డి పర్యవేక్షణలో కుసుమంచి సీఐ సంజీవ్, తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకొని నిందితుల నుంచి కీలక ఆధారాలు స్వాధీనం చేసుకున్నారు.. అనంతరం ప్రధాన నిందితుడు ప్రశాంత్ నుంచి 9 బంగారు బిళ్లలు, ఒక మొబైల్ ఫోన్, నేరానికి ఉపయోగించిన ద్విచక్రవాహనం, రక్తపు మరకలు ఉన్న ఇనుప రాడ్డును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు మహేష్ నుంచి బంగారు రుణానికి సంబంధించిన పత్రాలు, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

**ప్రత్యేక బృందాలతో ఛేదన..**

తిరుమలాయపాలెం, కుసుమంచి పోలీస్‌స్టేషన్లకు చెందిన సిబ్బంది సమన్వయంతో దర్యాప్తు చేపట్టి నిందితుల ఆచూకీ గుర్తించి అరెస్ట్ చేశారు.కేసును త్వరితగతిన ఛేదించి నిందితులను అరెస్ట్ చేయడంలో కృషి చేసిన కుసుమంచి, తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ సిబ్బంది, ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఉన్నతాధికారులు అభినందించారు.కేసు దర్యాప్తులో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బంది పూర్ణచందర్ రావు, శ్రీలత, కిషన్, రాంబాబు, తొంట శ్రీనులను పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ప్రతిభ చూపిన సిబ్బందికి రివార్డులు అందజేశారు.కేసుకు సంబంధించిన ఇతర అంశాలపై దర్యాప్తు కొనసాగుతోందని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి తెలిపారు.కేసులోని ఇతర అంశాలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# తొలి విడతలో పేదలకు నిరాశ.. రెండో విడతలోనైనా న్యాయం చేయాలి!

(మొదటి పేజీ తరువాయి...)

ఉన్నవారికి, అధికార పార్టీకి అనుకూలంగా ఉన్నవారికి ప్రాధాన్యం లభించిందనే ఆరోపణలు గ్రామంలో వినిపిస్తున్నాయి. దీంతో పేదల కోసం వచ్చిన ఇందిరమ్మ ఇళ్లు ఓట్లు వేసిన వారికి మాత్రమేనా..? అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. వర్షం వస్తే కారే పూరి గుడిసెల్లో, ఎండాకాలంలో మండే పైకప్పుల కింద, చిన్నచిన్న గదుల్లో కుటుంబ సభ్యులంతా ఇబ్బందులు పడుతూ జీవిస్తున్నప్పటికీ తమకు సొంతింటి భరోసా దక్కకపోవడం బాధాకరమని వారు అంటున్నారు. అయితే తొలి విడతలో ఇల్లు రాకపోయినా రెండో విడతపైనే ఇప్పుడు తమ ఆశలు పెట్టుకున్నామని, ఈసారైనా అధికారులు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి విచారణ నిర్వహించి నిజమైన అర్హులను గుర్తించాలని పేదలు కోరుతున్నారు. ఎవరు ఏ పార్టీకి ఓటు వేశారు అనే విషయాన్ని పక్కనపెట్టి..ఎవరు నిజంగా ఇల్లు లేని పేదలు, ఎవరి ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉంది, ఎవరు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులు అనే అంశాలనే ప్రామాణికంగా తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**అర్హులు ఎక్కువైతే.. లాటరీ వేసినా పర్వాలేదు!**

ప్రభుత్వం మంజూరు చేసే ఇళ్ల సంఖ్య కంటే అర్హులైన కుటుంబాల సంఖ్య ఎక్కువగా ఉంటే రాజకీయ ఒత్తిళ్లు, సిఫార్సులకు తావులేకుండా అర్హులైన కుటుంబాల సమక్షంలో బహిరంగంగా లాటరీ విధానంలో లబ్ధిదారులను ఎంపిక చేసినా తమకు అభ్యంతరం లేదని వారు స్పష్టం చేస్తున్నారు. లాటరీ ద్వారా ఎంపిక చేస్తే ఎవరి సిఫార్సు పనిచేసింది, ఎవరి రాజకీయ పలుకుబడికి ప్రాధాన్యం దక్కింది అనే అనుమానాలకు తావుండదని, ఎంపిక ప్రక్రియపై పేదల్లో నమ్మకం పెరుగుతుందని పేర్కొంటున్నారు. అంతేకాకుండా రెండో విడతకు ముందే అర్హుల ప్రాథమిక జాబితాను గ్రామంలో బహిరంగంగా ప్రకటించి, ప్రజల నుంచి అభ్యంతరాలు, ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించిన అనంతరం తుది జాబితా రూపొందించాలని కోరుతున్నారు. ఇందిరమ్మ ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు, పైకప్పు మాత్రమే కాదని.. పేద కుటుంబానికి భద్రత, ఆత్మగౌరవం, పిల్లల భవిష్యత్తుపై భరోసా అని వారు పేర్కొంటున్నారు. జీవితాంతం గుడిసెల్లో, అద్దె ఇళ్లలో జీవిస్తున్న పేదలకు సొంతింటి కల సాకారం చేయడమే ఈ పథకం ఉద్దేశమైతే.. రెండో విడతలోనైనా ఎలాంటి రాజకీయ పక్షపాతం లేకుండా నిజమైన నిరుపేదలను గుర్తించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తొలి విడతలో నిరాశకు గురైన పేదలకు రెండో విడతలోనైనా ఆశలు చిగురించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, అర్హులందరినీ పారదర్శకంగా గుర్తించి, అర్హుల సంఖ్య ఎక్కువగా ఉంటే లాటరీ ద్వారా ఎంపిక చేసినా పర్వాలేదని రఘునాథపాలెం గ్రామ పేదలు కోరుతున్నారు. పేదల కోసం వచ్చిన ఇందిరమ్మ ఇళ్లు.. ఓట్లకు కాదు, అర్హతకు ప్రాధాన్యం ఇచ్చి నిజమైన నిరుపేదల గడపకు చేరినప్పుడే పథకం అసలు లక్ష్యం నెరవేరుతుందని వారు పేర్కొంటున్నారు.

# కాకరవాయిలో నూతన రేషన్ దుకాణం ప్రారంభం





- **మహిళా పొదుపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ**

**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి, ఆగస్టు 9** మహిళా స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా కాకరవాయి గ్రామంలో ప్రగతిశీల మహిళా పొదుపు సంఘం ఆధ్వర్యంలో నూతన రేషన్ దుకాణం ప్రారంభమైంది. తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన కాకరవాయి–2 రేషన్ దుకాణం ను కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తంబూరి దయాకర్ రెడ్డి, రామసహాయం నరేష్ రెడ్డి సహకారంతో ప్రారంభించారు. కాకరవాయి–1 రేషన్ డీలర్ దంతాల బాలరాజు, గ్రామ దీపికలు గుండా సువర్ణ, కొత్తపెల్లి లలిత, సమాఖ్య అధ్యక్షురాలు కొత్తపెల్లి ప్రవళిక ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు కట్కూరి శ్రీనివాసరెడ్డి, మోరపాక నాగయ్య, ఎస్‌వీజీఎస్ టెంపుల్ చైర్మన్ గుండాల లింగయ్య, కొత్తపెల్లి మల్లయ్య, గుండెబోయిన శ్రీశైలం తదితరులతో పాటు ప్రగతిశీల మహిళా పొదుపు సంఘం సభ్యులు పాల్గొన్నారు. నేటి నుంచి రేషన్ దుకాణం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# సత్తుపల్లి ఏరియా స్ట్రక్చర్ కమిటీ సమావేశం

- ఏరియా ఉద్యోగుల సమస్యల పై చర్చించిన ఐఎన్టీయూసీ



**సత్తుపల్లి ఆగస్టు10(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సరి కొండ వెంకటా చారి అధ్యక్షతన శని వారం స్ట్రక్చర్ సమావేశం జి.ఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించారు.సత్తుపల్లి ఏరియా పరిధిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ఏరియా అధికారులతో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో ఐ.ఎన్.టి.యూ.సీ నాయకులు కోరారు.స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో పలు అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా సత్తుపల్లి జి.ఎం కార్యాలయంలో పర్సనల్ డిపార్ట్మెంట్ , ఫైనాన్స్ డిపార్ట్మెంట్ ఏర్పాటు , ఉద్యోగులకు రెయిన్ కోట్లు పంపిణీ ,కిష్టారం ఓసిలో అదనంగా రెస్ట్ షెల్టర్, వాష్‌రూమ్ ల ఏర్పాటు,డిస్పెన్సరీ ఆధునికరణ, స్టాఫ్ పెంపు, ఆర్వో ప్లాంట్ ,పర్మనెంట్ టెలిఫోన్ ఏర్పాటు చేయాలని, జే.వి. ఆర్ సి.హెచ్.పి లో డస్ట్ నియంత్రణ, క్యాంటీన్ మెరుగుపరచుట మరియు మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని కోరారు.అదేవిధంగా గతంలో జరిగే స్ట్రక్చర్ మీటింగ్ అంశాలపై చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.జనరల్ మేనేజర్ సరికొండ వెంకటాచారి మాట్లాడుతూ ప్రాతినిధ్య సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జనరల్ మేనేజర్ కార్యాలయంలో సోమవారం, బుధవారం,శుక్రవారం ఫైనాన్స్, క్వాలిటీ,ఐటి,సర్వే డిపార్ట్మెంట్ల హెచ్.ఓ.డి లు మరియు మంగళవారం,గురువారం, శనివారం పర్సనల్,ఐ.ఇ.డి, సెక్యూరిటీ , వివిధ డిపార్ట్మెంట్ల హెచ్.ఓ.డి లు అందుబాటులో ఉండే విధంగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కృషి చేస్తుందని , ఇప్పటివరకు ఏ విధంగా ఉత్పత్తి లక్ష్యసాధనలో సహకరించారో ఇక ముందు కూడా సహకరించి సంస్థ పురోఅభివృద్ధిలో తోడ్పడాలని జనరల్ మేనేజర్ సరికొండ వెంకటా చారి కోరారు.ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు బొల్లం శ్రీనివాస్ (ఎస్ ఓ టు జి.ఎం) ప్రహ్లాద్ (ప్రాజెక్ట్ ఆఫీసర్ , జే.వి.ఆర్ ఓసి )సునీల్ వర్మ (ప్రాజెక్ట్ ఆఫీసర్ , కిష్టారం ఓసి )శ్రీనివాస్ రావు( ప్రాజెక్ట్ ఇంజినీర్ ) సోమశేఖర్ ( ఏరియా ఇంజనీర్) తిరుపతి ( పర్సనల్ ఆఫీసర్)సాయి నాథ్ (డీ.జీ.ఎం , జే.వి.ఆర్ సి.హెచ్.పి ) ప్రదీప్,రవి కుమార్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు,సివిల్,ఐ.ఇ.డి డిపార్ట్మెంట్ ల అధికారులు, సంక్షేమ అధికారి శ్రీనివాస్ ఇతర డిపార్ట్మెంట్ల అధికారులు ,ఐఎన్టీయూసీ ప్రాతినిధ్య సంఘం నాయకులు కోటేశ్వరరావు, క్రాంతి కుమార్, నాగ ప్రకాష్ పాల్గొన్నారు.

## ఆదివాసి సంప్రదాయాలు రాబోయే తరానికి అందించాలి మట్టా ప్రసాద్

- ఘనంగా ఆదివాసీల దినోత్సవం





**సత్తుపల్లి ఆగస్టు10(ప్రజా జ్యోతి)**ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాలను రాబోయే తరాలకు అందించాలని 1వ వార్డు కౌన్సిలర్ మట్టా ప్రసాద్ అన్నారు. ఆదివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా,వార్డు లోని ఆదివాసీలతో కలిసి జెండాను ఆవిష్కరించారు. గుడిపాడు లోని రామాలయానికి కావలసిన రేకుల షెడ్డును సొంత నిధులతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రపంచ ఆదివాసి దినో త్సవ సందర్భంగా ఆదివాసి హక్కులు కాపాడాలని, రాబోయే తరాలకు వారి సంస్కృతి,సాంప్రదాయాలను అందించాలని, నిజాయితీకి మారుపేరు ఆదివాసీలను, గతంలో ఆదివాసీల జీవన స్థితి గతులు చాలా ఘోరంగా ఉన్నాయని,సమాజానికి దూరంగా ఉండేవారని,ప్రస్తుత సమాజం కూడా వారిని గుర్తించి,సమాజంలో కలుపుకుంటుందని, వారికోసం ప్రభుత్వాలు రిజర్వేషన్లు అమలు చేసి,వారి అభివృద్ధికి చేయూతనిస్తుందని తెలిపారు. అదేవిధంగా బోనాలు సందర్భంగా అందరితో కలిసి బోనం ఎత్తినారు. అందరికీ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పూచి గోవర్ధన్,భోగి వీర స్వామి,రాజిని రాజేష్, విష్ణు, గుడిపాడు పెద్దలు ఉన్నారు.

## కారేపల్లి క్రాస్ రోడ్ లో ఘనంగా బోనాల వేడుక సంబరాలు



**కారేపల్లి,ఆగస్టు 9, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామపంచాయతీలోని కారేపల్లి క్రాస్ రోడ్(రామలింగాపురం)లో ఆషాఢ మాసం చివరి ఆదివారం రోజు సందర్భంగా ఆదివారం గ్రామస్తులు బోనాల పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మహిళలు కుటుంబ సమేతంగా కొత్త కుండల్లో బోనాలు తయారు చేసి సంప్రదాయ వస్త్రధారణతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.అదేవిధంగా మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన బోనాల కుండలను ఇంటి వద్ద నుండి తలపై ఎత్తుకుని డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఎర్రమ్మ ఆలయానికు వెళ్లారు.కారేపల్లి క్రాస్ రోడ్డు ప్రాంతంలోని గ్రామ దేవతలైన ముత్యాలమ్మ,ఎర్రమ్మ తదితర అమ్మవార్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ పెద్దలు సూరపరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, కొత్త నాగేశ్వరరావు, పుచ్చకాయల శ్రీనివాసరావు, మొగిలిచర్ల మల్లికార్జున్, అనంతారపు వెంకటాచారి, ఏపూరి లక్ష్మీనారాయణ, పగడాల నాగేశ్వరరావు, వెగ్గలం పుల్లాచారి,సూరపరెడ్డి ఇంద్రారెడ్డి,పురం గోవర్ధన్, రాకేష్,కంసాని నాగరాజు, కోలా ఉపేందర్,మల్లెంపాటి శ్రీనివాసరావు, బట్టు మోహన్,బట్టు శ్రీను స్థానిక ప్రజలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## మాజీ ఎంపిటిసి వంగూరి లక్ష్మి వర్ధంతి



**వేంసూరు. ఆగస్టు 9 ప్రజాజ్యోతి** మండలం లోని చౌడ వరం గ్రామంలో మాజీ ఎంపిటిసి వంగూరి లక్ష్మి వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాల లు వేసి నాయకులు ఘనంగా నివాళులు అర్పిచారు.చౌడవరం కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ వంగూరు లక్ష్మీ రెండో వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ మల్లెల నరసింహారావు మాజీ సర్పంచ్ గాయం రాంబాబు వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కోట సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లూరు చిన్న వెంకటేశ్వరరావు కొండపల్లి పుల్లారెడ్డి గ్రామ ఉప సర్పంచ్ గొర్ల సత్యనారాయణ రెడ్డి జంగా వెంకట నర్సారెడ్డి డొక్కా లచ్చయ్య సింగిచాల వెంకటేశు గోపాలకృష్ణ చాట్లగన్నాథం మామిళ్ళ అప్పయ్య స్వింగ్ జరా వెంకటేష్ విడుగుల పాటి పెద్ద దుర్గాయ్య కొంగల వెంకటేశ్వరరావులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## గడ్డం వేణు కుమార్‌కు బీఆర్ఎస్ ముదిగొండ మండల కమిటీ ఆర్థిక సహాయం



**ముదిగొండ ఆగస్టు 9(ప్రజా జ్యోతి )**ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయడం లేదని మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన గడ్డం వేణు కుమార్‌ను బీఆర్ఎస్ ముదిగొండ మండల కమిటీ నాయకులు పరామర్శించారు. పార్టీ మండల కమిటీ తరపున రూ.38,500 ఆర్థిక సహాయాన్ని వేణు కుమార్ కుటుంబ సభ్యులకు ఆయన ఇంటికి వెళ్లి అందజేశారు.అంతకుముందు స్థానిక సర్పంచ్ శ్రీమతి సలీమా ఖాసీం బాబు నివాసంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మాజీ మండల అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ మండల కార్యదర్శి గడ్డం వెంకట్ గౌడ్, రైతు సమన్వయ సమితి మాజీ కోఆర్డినేటర్ పోట్ల వెంకటప్రసాద్, పార్టీ సీనియర్ నాయకుడు బంకా మల్లయ్య, సర్పంచ్ సలీమా తదితరులు మాట్లాడారు.పార్టీ కార్యకర్తలు, నాయకులు కష్టకాలంలో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడం బీఆర్ఎస్ పార్టీ సంప్రదాయమని వారు అన్నారు.వేణు కుమార్‌కు ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

### ››› బీఆర్ఎస్ పొలిటికల్ గ్రూప్ ముదిగొండ మండల ఆవిష్కరణ

ఈ సందర్భంగా బీఆర్ఎస్ ముదిగొండ మండల పొలిటికల్ గ్రూప్‌ను నూతనంగా ఏర్పాటు చేసి ఆవిష్కరించారు. ఈ గ్రూపులో మండలంలోని సుమారు 300 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు చేరారు. ప్రతి గ్రామం నుంచి ఒకరిని అడ్మిన్‌గా నియమించి పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, పార్టీ పిలుపులను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు సూచించారు.పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో స్పందించి విజయవంతం చేయాలని వారు కోరారు.అనంతరం గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ యువజన నాయకుడు షేక్ అబ్దుల్ నబీ ఇంటికి వెళ్లి నాయకులు పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ రమాదేవి, బీఆర్ఎస్ మండల నాయకులు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు తోట ధర్మారావు, మాజీ సర్పంచ్ కోటి అనంతరాములు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ ఖాజా, నాగుల్ మీరా ఉపసర్పంచులు మల్లెపల్లి శంకర్, పద్మ, నాగార్జున, తేజావత్ సునీల్, కనగాల వెంకటేశ్వర్లు, పడిశాల మధు, నవీన్, సంజీవరెడ్డి, మాలోజి గోవిందు, బిక్షం, మేడ ఎల్లరావు , నాన్న బాల, కిరణ్, కొండ భాస్కర్ తో పాటు స్థానిక నాయకులు, వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏర్పాట్లు యూత్ కాంగ్రెస్ పాత్ర కీలకం



**నేలకొండపల్లి, ఆగస్టు 9 ప్రజాజ్యోతి:** ప్రభుత్వ ఏర్పాటు లో యూత్ కాంగ్రెస్ పాత్ర కీలకమని నేరకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు అన్నారు.మండల కేంద్రంలో ఆదివారం యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టి సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్ ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేదంలో యూత్ కాంగ్రెస్ క్షేత్రస్థాయిలో దుర్గా పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, జెర్రీపోతుల సత్యనారాయణ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగూరి వాసవి,సర్పంచ్ బోయిన వేణు,దోసపాటి శేఖర్,వంగవీటి నాగేశ్వరరావు,మైసా శంకర్,రెడ్డిమళ్ళ బాబు రెడ్డి, కడియల నరేష్, చెరుకుపల్లి రాజేష్, కర్ల అశోక్,మందడి నాగ శ్రీను, కొత్తపల్లి నవీను, బోయిన కొండలు, అనం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో సుతారి మేస్త్రి మృతి



**నేలకొండపల్లి, ఆగస్టు 9 ప్రజా జ్యోతి :** మండలంలోని అమ్మగూడెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సుతారి మేస్త్రి మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి అమ్మగూడెం గ్రామానికి చెందిన సుతారి మేస్త్రి గండు రంగయ్య (55 )తన టీవీఎస్ ఎక్సెల్ బండితో పెట్రోల్ బంక్ సమీపంలో నిలబడ్డారు. కూసుమంచి నుంచి నేలకొండపల్లి వెళ్తున్న ట్రాలీ ఆటో ఢీ కొట్టి ట్టింది. దీంతో తీవ్ర గాయాలు అయ్యాయి. కుటుంబ సభ్యులు క్షతగాత్రుడు కు నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చేయించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. మృతుడు కుమార్తె అనూష ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్ ప్రకాష్ పై కేసు నమోదు చేశారు.

## చేతివృత్తులకు ప్రాణం... విశ్వకర్మలకు ఆసరా

- నేలకొండపల్లిలో 'పీఎం విశ్వకర్మ' పరికరాల పంపిణీ



**నేలకొండపల్లి, ఆగస్టు 9 ప్రజా జ్యోతి :**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పీఎం విశ్వకర్మ' పథకం చేతివృత్తుల వారి జీవితాల్లో వెలుగులు నింపుతూ, వారికి ఆర్థిక చేయూత నిస్తోందని బీజేపీ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ అన్నారు.మండలంలోని పైనంపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారుడు పసుపులేటి చలమయ్యకు పీఎం విశ్వకర్మ పథకం కింద మంజూరైన వాషింగ్ మిషన్‌ను శనివారం , బీజేపీ నాయకులతో కలసి ఆయన వృత్తిదారునికి అందజేశారు.ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ... సాంప్రదాయ చేతివృత్తులను నమ్ముకుని జీవిస్తున్న విశ్వకర్మలకు సాంకేతిక పరికరాలు అందించడం ద్వారా వారి పనిభారం తగ్గడమే కాకుండా, ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. చిన్న తరహా వృత్తుల వారిని ప్రోత్సహించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ తీసుకొచ్చిన ఈ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. లబ్ధిదారులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారు అందిస్తున్న పీఎం విశ్వకర్మ పథకం నాకు అందించినందుకు ప్రధాని మోదీ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు, సూరేపల్లి జ్ఞానరత్నం, కందరబోయిన గోపి, జెల్లా సురేష్, దేశబోయిన వేణు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం

- రాష్ట్ర అధ్యక్షుడిగా మల్ రెడ్డి రాజశేఖర్ ఏకగ్రీవ ఎన్నిక





**నెలకొండపల్లి, ఆగస్టు 9 ప్రజా జ్యోతి :**తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన మల్ రెడ్డి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా సింగ్ రమేష్ (మహబూబాబాద్ ) లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఉన్న వెంకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలానికి చెందిన ఏటుకూరి రామారావు కార్యదర్శిగా బాలస్వామి వెంకటేశం, శ్రీదిర్యాల జ్ఞానేశ్వర్ (మహబూబాబాద్ ) కొండ కోటయ్య (సూర్యాపేట ) వి వెంకటేశ్వరరావు (కోదాడ ) కోశాధికారిగా కొత్త రమేష్ (ఖమ్మం ), లీగల్ అడ్వైజర్ రవీందర్ గుప్తా (మహబూబాబాద్ ) వి కృష్ణ (మహబూబానగర్ ) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఉన్నం వెంకయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం రానున్న రోజుల్లో వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం సంఘం నూతన అధ్యక్షత ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ తమను అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ప్రకటించిన సీనియర్ నాయకులు ఉన్న వెంకయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. రానున్న కాలంలో తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల వారసులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా పోరాడుతామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి స్వాతంత్ర్య సమరయోధులు, వారి కుటుంబాల వారసులు పాల్గొన్నారు.

# నేడు మండలాలలోనే ప్రజావాణి

- ప్రతీ సోమవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు
- మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహణకు ఏర్పాట్లు
- నోడల్ అధికారిగా ఎంపీడీవో 23 శాఖల అధికారులు హాజరు కావాల్సిందే



**నేలకొండపల్లి, ఆగస్టు 9ప్రజా జ్యోతి :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణిలో ప్రభుత్వం మార్పులు తీసుకువచ్చింది. దూర ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితుల్లో వ్యయ ప్రయాసాలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలోమండల స్థాయి ప్రజావాణి నిర్వహణకు ఈ నెల 4న ప్రభుత్వం జీవో విడుదల చేసింది. స్థానికంగా ఉన్న మండల పరిషత్ కార్యాలయంలో ప్రజలు అధికారులకు తమ సమస్యలు చెప్పుకుంటే సరిపోతుంది. ప్రతీ సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మండల స్థాయిలో ప్రజావాణి నిర్వహణ నోడల్ అధికారిగా ఎంపీడీవో వ్యవహరిస్తారు. మండలస్థాయి ప్రజావాణికి 23 ప్రభుత్వ శాఖల అధికారులు హాజరుకావాలని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో), తహసీల్దార్, పంచాయతీ, వ్యవసాయ, హార్టికల్చర్, మత్స్య శాఖ, పశుసంవర్ధక, విద్యా శాఖ, వైద్య, మహిళా శిశు సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ, గిరిజన, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులతో పాటు డిప్యూటీ తహసీల్దార్, మండల గృహ నిర్మాణ అధికారి / అసిస్టెంట్ ఇంజనీర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, ఆ ర్అండ్ బి డీఈ / ఏఈ, ఇరిగేషన్ ఏఈ, గ్రౌండ్ వాటర్ ఆఫీసర్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ / బీట్ ఆఫీసర్, విద్యుత్ ఏఈ, మున్సిపల్ కమిషనర్ సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మండలాలలో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జూమ్ ద్వారా పర్యవేక్షించనున్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- * సిఐటియు జిల్లా నాయకులు బోయినపల్లి వీరబాబు
- * 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు 6000 పెన్షన్ ఇవ్వాలి
- * సిఐటియు మండల కన్వీనర్ గుగులోతు నరేష్



**బోనకల్, ఆగస్టు 9(ప్రజా జ్యోతి ):**భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు బోయినపల్లి వీరబాబు, సిఐటియు మండల కన్వీనర్ గుగులోతు నరేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భవన నిర్మాణ కార్మికులు తమ సమస్యలపై క్విట్ ఇండియా స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికులకు 55 సంవత్సరాలు పైబడిన వారికి 6000 పెన్షన్ ఇవ్వాలని, కార్మికులకి సహజ మరణానికి 2 లక్షల నుండి 5 లక్షల వరకు పెంచాలని కోరారు. అదేవిధంగా ఆగస్టు 10న జరగబోయే జైల్ బరో కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ రంగం మండల అధ్యక్షులు షేక్ ఖాదర్ బాబా(బుజ్జి మేస్త్రి), భవన నిర్మాణ కార్మికులు ఎస్కే మీరా సాహెబ్, గుంటి శీను, నాగటి బాబు ,పుగులోతు రమేష్ ,భూక్య శీను, పరస గాని శీను ,శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

- నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకం
- ఒక సీసీ కెమెరా కొంతమంది పోలీసులతో సమానం
- తక్కువ ఖర్చుతో ప్రతి ఇంటికీ సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవచ్చు..ఎస్సై కూచిపూడి జగదీష్



**తిరుమలాయపాలెం,ప్రజా జ్యోతి** ప్రస్తుత పరిస్థితుల్లో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో కీలకమని తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీ ష్ అన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, అవసరమైతే తక్కువ ఖర్చుతో ప్రతి ఇంటికీ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.విలేకరుల సమావేశంలో ఎస్సై కూచిపూడి జగదీష్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రధాన కూడళ్లు, రహదారులు, ముఖ్యమైన ప్రదేశాలతో పాటు ఇళ్ల వద్ద కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాలను ముందుగానే అరికట్టడంతో పాటు నేరం జరిగినప్పుడు నిందితులను గుర్తించేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఒక సీసీ కెమెరా కొంతమంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.దొంగతనాలు, ఇతర నేరాలు జరిగిన సమయంలో సీసీ కెమెరాల ద్వారా నిందితుల కదలికలను గుర్తించి కేసుల ఛేదనలో కీలక ఆధారాలను సేకరించవచ్చన్నారు. ప్రజలు సీసీ కెమెరాల ప్రాధాన్యతను గుర్తించి స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, యువత, వ్యాపారులు, ఇళ్ల యజమానులు సమన్వయంతో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కృషి చేయాలని ఎస్సై సూచించారు.

## గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

- సిఐటియు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకరరావు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలని మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఎర్రుపాలెం మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామం లో గ్రామ పంచాయితీ కార్మికుల సమావేశం సీఐటీయూ కో కన్వీనర్ దూదిగం బసవయ్యఅధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం మెడలు వంచేందుకు నేడు జరిగే జైలు బరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. వివిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకొచ్చిన లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రైతులు,కార్మికులు,వ్యవసాయ కూలీలు, మహిళలు, విద్యార్థులు,యువతి యువకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నేటి జైలు భరో కార్యక్రమంలో అందరూ పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్ష కార్యదర్శులు గంతాల నాగేశ్వరరావు, రవీంద్ర, శ్రీను, గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# జమలాపురంలో ఘనంగా ఆషాడ సారే కార్యక్రమం

- సారే సమర్పించిన సర్పంచ్ నిర్మల కుమారి దంపతులు





**ఎర్రుపాలెం,ప్రజా జ్యోతి** మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో ఆదివారంగ్రామంలోవేంచేసియున్న అమ్మవార్లకు ఆషాఢసా రే వేడుకలు భక్తి శ్రద్ధలతో మహిళలు ఘనంగా నిర్వహించారు.ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని సర్పంచ్ తుళ్లూరు నిర్మల కుమారి ఖమ్మం కెఎన్ఆర్ గ్రానైట్స్ అధినేత కోటేశ్వరరావు దంపతుల ఆధ్వర్యంలో గ్రామస్తులు అమ్మవార్లకు సారె సమర్పించారు. మహిళలు ఉదయం 6గంటలకు గ్రామదేవతైన ముత్యాలమ్మకు బొడ్రాయికి ప్రతి ఇంటి నుండి జలబిందెలతో వచ్చి జలాభిషేకం నిర్వహించారు. జలాభిషేకం అనంతరం శ్రీవారి ఆలయం ప్రాంగణంలో గల పొంగల్ షెడ్ వద్ద పాల పొంగళ్ళను చేశారు. అనంతరం మహిళలు సారెను తీసుకొని గ్రామంలో డీజే,కోలాటం, డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా బయలుదేరి మొదటగా బొడ్రాయి వద్ద, ముత్యాలమ్మకు, పద్మావతి అమ్మవారికి, శ్రీఅలివేలుమంగమ్మ అమ్మవారికి,శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో బాలాత్రిపురసుందరికి వరుసగా పూజ సారెలు నైవేద్యం సమర్పించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొ న్నారు.గ్రామంలోనిమహిళామణులందరూ ఈ ఆషాడ సారే జాతరలో సంతోషంగా పాల్గొన్నారు.గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భం గా నిర్మల కుమారి కోటేశ్వరావు దంపతులు మాట్లాడుతూ గ్రామంలో తొలిసారిగా ఆషాడ మాస సారె కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గ్రామస్తులంతా సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో జీవించాలని,అమ్మ వారళ్ళ ఆశీస్సులతో వర్షాలు బాగా కురవాలని,పంటలు బాగా పండాలని,గ్రామంలోని ప్రతి ఇంటిలో ఐశ్వర్యం, ఆరోగ్యం,ఆనందం, ఆధ్యాత్మిక శాంతి నిండాలని ప్రార్థించారు. ప్రతి ఒక్కరూ అమ్మవార్ల సుభక్తిశ్రద్ధలతోఆరాధించి ధర్మ మార్గంలో నడవాల న్నారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోనిప్రజలందరూ భక్తి భావాలతో పాల్గొన్నారు.

# రైతులపై భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వం




**బోనకల్, ఆగస్టు 9 (ప్రజా జ్యోతి):** కేంద్రంలో మోదీ ప్రభుత్వం రైతులపై విపరీతమైన భారం పోపుతుందని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో దేశంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడిందని సిపిఐ జిల్లా కార్యదర్శి గండి సురేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు, కార్మికులను కార్పోరేట్ పెట్టుబడిదారులకు బానిసలుగా మార్చే విధంగా కేంద్ర ప్రభుత్వం విధానాలు రూపొందిస్తోందని ఆరోపించారు. భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) జాతీయ సమితి పిలుపు మేరకు ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టిన జన చైతన్య యాత్ర మండలంలోని మోటమర్రి, రాయన్నపేట, కలకోట, బ్రాహ్మణపల్లి, రాపల్లి గ్రామాల మీదుగా కొనసాగింది. రైతులపై భారాలు మోపే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతులు చారిత్రాత్మక పోరాటం చేశారని గుర్తు చేశారు. రైతుల ఉద్యమానికి తలొగ్గి ఆ చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం దొడ్డిదారిన వాటి సారాంశాన్ని అమలు చేసేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. అలాగే వందేళ్ల సుదీర్ఘ కార్మిక పోరాటాలు, త్యాగాల ఫలితంగా కార్మికవర్గం సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం ద్వారా కార్మికుల హక్కులను హరించారని మండిపడ్డారు. కొత్త లేబర్ కోడ్లతో ఉద్యోగ భద్రత, యూనియన్ హక్కులు, కార్మిక సంక్షేమానికి తీవ్ర విఘాతం కలుగుతుందని పేర్కొన్నారు. దేశంలోని పేదలకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం( ఎంఎన్ఆర్ఈ జీఏస్) ను నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం కొత్త పథకాన్ని తీసుకొస్తోందని విమర్శించారు. గ్రామీణ పేదలకు ఉపాధి అవకాశాలను కుదించే చర్యలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేవారు. రైతులు, కార్మికులు, కూలీలు, పేదల సమస్యలను ప్రజల్లోకి విస్తృత్తంగా తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై చైతన్యం కల్పించడమే జన చైతన్య యాత్ర లక్ష్యమని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలను ఐక్యం చేసి పోరాటాలను మరింత ఉద్భృతం చేస్తామని తెలిపారు. ముందుగా రాయన్నపేట తూము ప్రకాశరావు భవన్లోని ప్రకాశరావు కాంస్య విగ్రహానికి, కలకోటలోని ప్రకాశరావు స్మారక స్థూపానికి సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మోటమర్రి, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో సిపిఎం నాయకులు బంధం శ్రీనివాసరావు, తెల్లాకుల శ్రీనివాసరావు లు ప్రజా చైతన్య యాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యర్రాబాబు, ఏపూరి లతాదేవి, సిద్దినేని కర్ణకుమార్, సింగు నరసింహరావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, ఏనుగు గాంధీ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, బత్తినేని నీరజ, బుర్రి నాగేశ్వరావు, ఏలూరి పూర్ణచంద్రరావు, గుడిద కృష్ణ, ఏనుగు కృష్ణయ్య, రైతు సంఘం నాయకులు పారుపల్లి నరసింహరావు, కొంగర భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇరవై ఏళ్ల తర్వాత కలిసిన ఎస్ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు



**చింతకాని ఆగస్టు 09ప్రజాజ్యోతి :** 2006లో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకుని తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. చింతకాని మండలంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2006 SSC బ్యాచ్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అప్పట్లో తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఉపాధ్యాయులను సత్కరించి, వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. రెండు దశాబ్దాల తర్వాత తమ విద్యార్థులను ఒకే చోట కలుసుకోవడం పట్ల ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని, 20 ఏళ్ల తర్వాత కూడా తమను గుర్తు చేసుకుని ఆహ్వానించి సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. పూర్వ విద్యార్థులు తమ జీవితాల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు తమ బాల్యంలోని మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. పాఠశాల రోజుల్లో స్నేహితులతో కలిసి గడిపిన క్షణాలు, సరదా సంఘటనలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. చాలాకాలం తర్వాత కలుసుకున్న స్నేహితులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకోవడంతో పాఠశాల ప్రాంగణంలో సందడి నెలకొంది.ప్రస్తుతం వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పరస్పరం పంచుకున్నారు. పాఠశాలతో తమకున్న అనుబంధాన్ని కొనసాగిస్తూ, భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని నిర్ణయించుకున్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 20 ఏళ్లు గడిచినా మా స్నేహం, మా పాఠశాలతో ఉన్న అనుబంధం ఏమాత్రం తగ్గలేదు. మాకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను 20 ఏళ్ల తర్వాత సన్మానించుకోవడం జీవితంలో మరిచిపోలేని అనుభూతి. మా గురువుల ఆశీర్వాదాలు ఎప్పటికీ మాకు మార్గదర్శకంగా నిలుస్తాయి"అని తెలిపారు.కార్యక్రమంలో 2006 SSC బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు, అప్పటి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల తీవ్ర ఆగ్రహం

- వర్షాకాలంలో వ్యాధుల భయాందోళనలో ప్రజలు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** పట్టణంలో మున్సిపల్ యంత్రాంగం అసలు పని చేస్తుందో లేదో తెలియని పరిస్థితి నెలకొంది.క్షేత్రస్థాయిలో మున్సిపల్ సిబ్బంది ఎక్కడ పనిచేస్తున్నారో ఎవరికీ అర్థం కావడం లేదు.పట్టణంలోని అనేక వీధుల్లో ఎక్కడ చూసినా మురుగునీరు నిలిచిపోయి రోడ్లు అధ్వానంగా మారాయి.నిలిచిపోయిన మురుగునీటిపై కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.మున్సిపల్ అధికారుల బాధ్యతారాహిత్యంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వర్షం వస్తే చాలు వీధులన్నీ చిత్తడి చిత్తడిగా మారి నడవలేని పరిస్థితి ఏర్పడుతోంది.డ్రైనేజీ కాలువల్లో పూడిక తీయకపోవడంతో వర్షపు నీరు,మురుగునీరు రోడ్లపైకి చేరుతోంది. నిల్వ ఉన్న మురుగునీటి వల్ల దోమలు, క్రిమి కీటకాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి.దోమల వ్యాప్తి వల్ల డెంగీ, మలేరియా వంటి తీవ్రమైన విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉంది.వర్షాకాలంలో వచ్చే విష జ్వరాలు,అంటురోగాల బారిన పడతామేమోనని ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు.వర్ష ప్రభావం వల్ల వచ్చే రోగాల నుండి ప్రజలను కాపాడటంలో మున్సిపల్ యంత్రాంగం పూర్తిగా విఫలమైంది.ఫాగింగ్ మిషన్లు అందుబాటులో ఉన్నప్పటికీ వీధుల్లో ఫాగింగ్ నిర్వహించడం లేదనే విమర్శలు వస్తున్నాయి.పారిశుధ్య పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు కార్యాలయాలకే పరిమితమయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు.అనేక ప్రాంతాలలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమై మురుగునీరు నివాసాల మధ్యలోకి చేరుతోంది.ఈ అపరిశుభ్ర వాతావరణం వల్ల చిన్నపిల్లలు,వృద్ధులు త్వరగా రోగాల బారిన పడే అవకాశం ఉంది.మున్సిపల్ సిబ్బంది సక్రమంగా విధులకు హాజరుకావడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.వర్షాకాలం ప్రారంభమైనా ముందస్తు పారిశుధ్య జాగ్రత్తలు తీసుకోకపోవడం శోచనీయం.ప్రతి ఏటా పారిశుధ్యం పేరుతో బడ్జెట్ కేటాయిస్తున్నా క్షేత్రస్థాయిలో మార్పు కనిపించడం లేదు.తాగునీటి పైప్‌లైన్ల పక్కనే మురుగునీరు పారుతుండటంతో కలుషిత నీరు సరఫరా అయ్యే ప్రమాదం ఉంది.రోడ్లపై చేరిన మురుగునీటితో బాటసారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పరిసరాల దుర్గంధంతో,ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ కమీషనర్,అధికారులు తక్షణమే స్పందించాలి.పట్టణంలోని అన్ని వార్డులలో పారిశుధ్య పనులను వేగవంతం చేయాలి.డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని వెంటనే తొలగించి నీటి ప్రవాహానికి మార్గం సుగమం చేయాలి.నిలిచిపోయిన నీటిలో క్రమం తప్పకుండా బ్లీచింగ్,యాంటీ లార్వా ద్రావణాలు చల్లాలి.ప్రతి వీధిలో క్రమం తప్పకుండా దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించాలి.పారిశుధ్య సిబ్బంది పనితీరుపై ప్రత్యేక అధికారులతో నిఘా ఏర్పాటు చేయాలి.చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి.ఇంటింటికీ తిరిగే చెత్త సేకరణ వాహనాలు ప్రతిరోజూ వచ్చేలా చర్యలు తీసుకోవాలి. వర్షపు నీరు రోడ్లపై నిలవకుండా డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయాలి.కలుషిత నీటి వల్ల వచ్చే విరేచనాలు, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు వహించాలి.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సీజనల్ వ్యాధుల మందులను అందుబాటులో ఉంచాలి.దోమల నివారణ కోసం ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలి.వీధుల్లో పేరుకుపోయిన చెత్త కుప్పలను తక్షణమే తరలించాలి.విధుల పట్ల నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి.స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను పరిశీలించాలి.ప్రజల ఫిర్యాదులను స్వీకరించడానికి ప్రత్యేక హెల్ప్‌లైన్ సమకూర్చాలి.వర్షాకాలం ముగిసే వరకు నిరంతరం పారిశుధ్య పర్యవేక్షణ కొనసాగించాలి.జిల్లా యంత్రాంగం వెంటనే జోక్యం చేసుకుని మున్సిపల్ అధికారులను ఆదేశించాలి.సమస్యల పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి.పారిశుధ్య నిర్వహణకు అవసరమైన సామగ్రిని సిబ్బందికి తక్షణమే అందించాలి.రోడ్లపై ఉన్న గుంతలలో వర్షపు నీరు నిలువకుండా పూడ్చివేయాలి.ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తు వీడి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.మున్సిపల్ యాజమాన్యం త్వరితగతిన స్పందించి పట్టణ పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారు.

## చిన్ననాటి స్నేహితుడి తండ్రి అకాల మరణం.. స్నేహితుల ఆపన్నహస్తం

- 50 కేజీల బియ్యంతో పాటు ఆర్థిక సాయం అందజేత..
- తమ స్నేహబంధాన్ని చాటుకున్న మిత్రులు.



**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి, ఆగస్టు 9:** చిన్ననాటి నుంచి కలిసి మెలిసి పెరిగిన స్నేహితుడి తండ్రి అకాల మరణంతో ఆ కుటుంబం విషాదంలో మునిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు మానవతా దృక్పథంతో స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని తమ వంతు సహాయంగా 50 కేజీల బియ్యం అందజేశారు.ఆపద సమయంలో స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావించిన మిత్రులు, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. తండ్రిని కోల్పోయిన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఎలాంటి అవసరం వచ్చినా తమ వంతు సహకారం అందిస్తామని భరోసా కల్పించారు. చిన్ననాటి నుంచి కొనసాగుతున్న స్నేహబంధాన్ని కష్టకాలంలోనూ కొనసాగిస్తూ బాధిత కుటుంబానికి చేయూతనివ్వడం పలువురిని ఆకట్టుకుంది.ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ.. మనిషి కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలవడమే నిజమైన స్నేహానికి నిదర్శనమని పేర్కొన్నారు. స్నేహితుడి కుటుంబానికి తమ వంతుగా 50 కేజీల బియ్యం అందించామని తెలిపారు. భవిష్యత్తులోనూ కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాగి రాకేష్, యడవల్లి నాగరాజు, పల్లి ప్రవీణ్, దుస్సా గణేష్, తండా సాయి, మాగి సురేష్, మాగి మహేష్, అంతోని మధు, కసిమల్ల కృష్ణ, నూకల నరేందర్, మాగి గణేష్ తదితర చిన్ననాటి స్నేహితులు పాల్గొన్నారు.

## వేముల నర్సయ్యను పరామర్శించిన కోమట్లగూడెం గ్రామస్తులు



**చింతకాని ఆగస్టు 09ప్రజాజ్యోతి :** మండల పరిధిలోని కోమట్లగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వేముల నర్సయ్య అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. నర్సయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ వేముల నర్సయ్య త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షించారు. ఆయనకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తామంతా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోమట్లగూడెం సర్పంచ్ కొండూరి పరిశుద్ధరావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అవులూరి లక్కిరెడ్డి, కొండూరి జయరాజు, కొండూరి జోషి, కొండూరి ఏసుబాబు, కొండూరి ఏసురత్నం, కొండూరి విజయరావు, కొండూరి సురేష్, కొరివి జెమిస్, కొరివి జోషి, కొరివి జులోన్, సూరేపల్లి కాటయ్య, సూరేపల్లి చిన్నగోపయ్య, బలవంతపు చిన్న కృష్ణ, బలవంతపు పెద్ద కృష్ణ, మొండితోక ఫ్రాన్సిస్, తిరుమలకొండ శంకర్, కొరివి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కెమెరా కన్ను... నేరగాళ్లకు చెక్!

(మొదటి పేజీ తరువాయి...)

ఏసీపీ శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, కూసుమంచి సీఐ సంజీవ్, ఎస్.ఐ నాగరాజు, ఎస్.ఐ దివ్య, గ్రామ సర్పంచ్, ఉద్యోగులు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి





- ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్

**ఖమ్మం: ప్రజా జ్యోతి** యువత శక్తిని జాతీయ నిర్మాణానికి వినియోగించడంతో పాటు, నిరుద్యోగం, విద్య, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలు, యువత హక్కులపై అవగాహన కల్పించడం, ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాలు నిర్వహించడమే యువజన కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ అన్నారు. యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం నగరంలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేజండ్ల సాయికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాయికుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం దేశద్రోహం కాదని, ప్రశ్నించడం, నిరసించడం, న్యాయం కోరడం యువత ప్రజాస్వామ్య హక్కులని అన్నారు. దేశంలోని యువత గొంతుకను అణచివేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. హింస, బెదిరింపులు, అణచివేత ద్వారా యువత హక్కులను కాలరాయడం ఏ ప్రభుత్వానికీ సాధ్యం కాదని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యువత, విద్యార్థులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై తగిన దృష్టి పెట్టడం లేదని సాయికుమార్ విమర్శించారు. నిరుద్యోగం నిర్మూలన, విద్యా రంగం అభివృద్ధి, సామాజిక న్యాయం, యువత హక్కులు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం యువజన కాంగ్రెస్ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. “బీజేపీ ముసుగులో ఉన్న RSS భావజాలానికి ఈ దేశ యువత భయపడదు. యువత నిరంతరం ప్రశ్నిస్తుంది. యువతను భయపెట్టలేరు, అణచలేరు, ఆపలేరు” అని అన్నారు. యువత సమస్యలపై యువజన కాంగ్రెస్ కార్యకర్తలు మరింత చురుగ్గా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయ సమీపంలో దాదాపు 300 మంది ప్రజలకు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సేల్ ఉప అధ్యక్షులు బాలాజీ నాయక్ జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు కొత్త సీతారాములు, శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ గౌస్, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా జనరల్ సెక్రెటరీ లు కిల్లర్ అనిల్, గంగరాజు, బచ్చలకూర నాగరాజు,గాదెల ఝాన్సీ, బొమ్మిడి శ్రీనివాస్, రంగా జనార్ధన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు షొహెల జావిద్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర సెక్రెటరీ అంజన్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు బెజ్జం బాలగంగాధర్,బానోత్ కోటేష్, జిల్లా జనరల్ సెక్రెటరీ లు బెల్లంకొండ శరత్, కుక్కల మహేష్, అన్వేష్ గౌడ్, నెల్లూరి ఉపేందర్, బాలరాజ్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బెల్లం సాయి తేజ మరియు నియోజకవర్గ ఉపాధ్యక్షులు అంబటి ఈశ్వర్, జంగం రాజేష్, నితీష్ కుమార్, కైసర్, ఆకాష్ నాయుడు, సాయి తేజ ఖమ్మం టౌన్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, టౌన్ ఉపాధ్యక్షులు సైదన్ రావు,సంపత్ నాయుడు మండల అధ్యక్షులు రామకృష్ణ, నిమ్మల నాగేశ్వరావు, సతీష్, ముత్తారావు, మరియు యువజన కాంగ్రెస్ నాయకులు బోడిపూడి రాజా,పంది రాజు,దేవరకొండ రాజీవ్ గాంధీ, సాయి కుమార్, తోట నరేష్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మార్పు కోసమే జనచైతన్య యాత్రలు

**మధిర ప్రజా జ్యోతి** ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ గాలికి వదిలేసిందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు తెలిపారు. ఉచిత బస్సు హామీ తప్ప ఏ హామీని సంపూర్ణంగా అమలు చేయలేదన్నారు. సిపిఐ జనచైతన్య యాత్రలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని మల్లవరం, మధిర మరియు మడుపల్లి గ్రామాలలో యాత్ర నిర్వహించారు. పలుచోట్ల అరుణ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన పలు సభలలో హేమంతరావు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుపట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదన్నారు. ఉచిత బస్సు మినహా ఏ ఒక్కటి సంపూర్ణంగా అమలు కాలేదని, రుణమాఫీ అసంపూర్తిగానే జరిగిందన్నారు. పంటల బీమా, రైతు బీమా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మహిళలకు నెలకు రూ. 2500, తులం బంగారం సహా పలు హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వర్షాలు పడుతుండటంతో




రసాయనిక ఎరువుల కొరత ఏర్పడిందని, దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని హేమంతరావు సూచించారు. ప్రజలు ప్రభుత్వ పాలనను గమనిస్తున్నారని ప్రజల ఆలోచనలకు అనుగుణంగా పాలన సాగాలన్నారు. జంతర్ మంతర్ లో యువత సాగించిన పోరాటం మోడీకి షాక్ ఇవ్వడమే కాక భవిష్యత్తు పోరాటాలకు స్ఫూర్తినిచ్చిందన్నారు. తాము ఏం చేసినా చెల్లుబాటు అవుతుందిలే అన్న నిరంకుశ ధోరణిలో వ్యవహరిస్తున్న మోడీ ఇప్పటికైనా యువతను వేధించడం మానుకోవాలన్నారు. ఎన్నో ఆశలతో నీట్ పరీక్షలు రాసిన లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో మోడీ సర్కార్ చెలగాటమాడుతుందని హేమలతారావు ఆరోపించారు. మోడీ ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని కేవలం మతం పేరుతో ప్రజలను విభజించి లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఉన్మాదం తలకెక్కి ఉద్యోగ కార్మిక వర్గాలలోను మత వివక్షతో ఇబ్బందులు పెడుతున్నారని హేమంతరావు తెలిపారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షల జమ, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం సహా ఏ ఒక్క హామీ అమలు చేయకపోగా ప్రజలపై భారాలు మోపుతూ ప్రజలను బతకలేని స్థితికి నెట్టివేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజలు చైతన్యవంతులై మార్పు దిశగా ఆలోచన చేయాలని లేని పక్షంలో దేశ భవితవ్యం ప్రశ్నార్థకం అవుతుందన్నారు. మార్పు అత్యంత వేగంగా జరగాలని సిపిఐ కోరుతుందని ఆ దిశగా ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని హేమంతరావు తెలిపారు. మల్లవరం, మడిపల్లి గ్రామాలలో భారీ ర్యాలీ నిర్వహించారు. అమరులు ఊట్ల సాంబయ్య, మందడపు నాగేశ్వరరావు, మచ్చా హనుమంతరావు స్మారక స్థూపాల వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు ఎర్రరాబాబు, ఏపూరి లతాదేవి, సిద్ధినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు, బెజవాడ రవి, సిహెచ్ సీతామహాలక్ష్మి , మిడికంటి వెంకటరెడ్డి, ఏనుగు గాంధీ, ఎం ఏ రహీం, యంగల ఆనందరావు, ప్రజా సంఘాల బాధ్యులు బత్తినేని నీరజ, ఇటికాల రామకృష్ణ, మడుపల్లి లక్ష్మణ్ పగిళ్ల వీరభద్రం, తాటి నిర్మల, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.